## మందలపు సాయిబాబు చౌదరికి గౌరవ డాక్టరేట్ ప్రజాసేవకు అంతర్జాతీయ గుర్తింపు..





**- పాండిచ్చేరిలో సత్కారం**

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహిఒచిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీ డర్షిప్ అండ్ ఎక్సలెన్సీ అవార్డుల ప్రదా నోత్స వంలో హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్ర ముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గత 35 ఏళ్లుగా ప్రజా, సామాజిక, రాజకీయ రంగాల్లో విశేష సేవలం దిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి, కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారుల సమయంలో, హుద్‌హుద్, తిత్లీ తుఫాన్లు, వరదలు తదితర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు సహాయక చర్యలు చేపట్టి విశేష సేవలు అందిఒచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు అత్య వసర సహాయం అందిస్తూ మానవతా దృక్ప థాన్ని చాటుకున్నారు. శ్రీమతి మందలపు రోజా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సేవలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వ్యాపార రం గంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత లక్ష్యంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరికి గౌరవ డాక్టరేట్ లభించడం సముచితమైన గుర్తింపని అభినందించారు.

## ఓటమి ఎరుగని నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

- ఆయన జీవితం భావి భారత తరాల వారికి ఆదర్శం కావాలి
- షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం
- భారత దేశ గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
- డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు గొప్ప ఫైటర్
- ఫరూఖ్ నగర్ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి
- షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నేత జాం గారి రవి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41 వర్ధంతి సందర్భంగా ఘన నివాళి
- హాజరైన మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నేతలు, దళిత సంఘాల నాయకులు, జేఏసీ నేతలు,



**ఆదాబ్ సైబరాబాద్, షాద్ నగర్ :** భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41 వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నేత జాంగారి రవి ఆధ్వర్యంలో బ్లాక్ ఆఫీస్ ముందు వున్న ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మఎన్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం మా ట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలనాదృక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని అగ్గనూరు బస్వాం గారు అన్నారు.చైనా, పాకిసస్తాన్ యుద్ధం లో రక్షణ శాఖ మంత్రి గా కీలక పాత్ర పోషించారు అని అన్నారు , భారత దేశ ప్రముఖులలో అత్యున్నత స్థాయిలో మొదటి వరుసలో నిలుస్తారు జగ్జీవన్ రామ్ అని అన్నారు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూభారత మాజీ ఉపప్రదాని గా,ఈ దేశంలో 40 ఏండ్ల సుదీర్ఘ పార్ల మెంటరియన్ బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఈ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి భారత్ పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి దేశానికి విజయం సాధించిన గొప్ప దేశ భక్తుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ,ఆహార కొరత సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి గా వున్నప్పుడు ఫుడ్ ఇండియా కార్పొరేషన్ స్థాపించి దేశ ప్రజలకు ఆహారభద్రత కల్పించిన మహనీయుడు ,దళితులలో అత్యున్నత స్థానాలను అధిరోహించిన గొప్ప నేత బాబు జగజీవన్ రామ్ అనిఅన్నారు కాంగ్రెస్ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు హక్కుల కోసం పోరాటంచేసి హక్కులను తీసుకవస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి, ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి దక్కుతుంది అని అన్నారు,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాలూకా మాజీ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్ మాట్లాడుతూదేశానికి సుధీర్ఘ కాలం సేవలు అందించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ,రాజకీయ నిర్మాణంలో బాగాస్వామి, రిజర్వేషన్ ప్రక్రియ లో ప్రధాన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ఆర్థికంగా మన దేశం ముందుకు వెళ్ళాడానికి దేశ పరిపాలన రంగంల్లో ఎన్నో సేవలు చేశారు అని తెలిపారు,కాంగ్రెస్ నేత జాంగారి రవి మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్సరాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపా లనాదృక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారు అని జాంగారి రవి అన్నారు ఈ కార్యక్రమంలో,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వాం, కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ జెడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, నేతలు బాధేపల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తాలూకా మాజీ అధ్యక్షుడు కరోల్ల సురేందర్,పయ్యం, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుపాకుల శేఖర్ ముదిరాజు,సర్పంచ్ రమేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వావిలాల సుజివన్, జాంగారి రవి, జాంగారి జంగయ్య,రవితేజ, (చిన్న ), కొందుర్గ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొరిగే నరేందర్,జేఏసీ నేత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పి శెట్టి కర్ణకర్,,జేఏసీ నేతలు ఎం జనార్ధన్, నక్క బాలరాజు యాదవ్, అర్జున్ కుమార్, నర్సింహులు,టి ఎన్ జీఓ ప్రధాన కార్యదర్శి పోలే శ్రీహరీ,టి ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపగా జంగయ్య, అప్పరెడ్డి గూడ సీతారాం, అప్పరెడ్డీ గూడ కృష్ణ, జెట్టనిమహేందర్, గడ్డం జంగయ్య, చాకలి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ



**ఆదాబ్ సైబరాబాద్ ఉట్కూర్ :** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఈరోజు విఓ (మహిళా సమైక్య భవనం) నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఆర్. నర్సిములు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంబంధిత ఏఈ అజయ్ కుమార్ రెడ్డి భవనం నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ను సిద్ధం చేసి స్థలంలో గుర్తింపు పనులు చేపట్టారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివ శంకర్, వార్డ్ సభ్యులు, రామాంజనేయులు , లింగప్ప , మహిళా సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై తిరుగు బాటుకు సిద్ధం అవండి

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల పక్షం కాదు లంబాడీల పక్షం అని తెలి పోయింది**





**ఆదాబ్ సైబరాబాద్,ములుగు జిల్లా:**జూన్ - 30 గడువును పరిగణలోకి తీసుకోని ప్రభుత్వం యుద్ధం తప్ప వేరే మార్గం లేదు తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపు ఆదివాసీల అస్తిత్వం కోసమే పోరాటాలను ఉధృతం చేయటం కోసమే కొమరం భీం యువ సైన్యం ఏర్పాటు కాంగ్రెస్, బిఆర్ ఎస్, బీజేపీ, ఏ రాజకీయ పార్టీ ఆదివాసీల పక్షాన లేదు మరి మనమెందుకు పార్టీల జెండాలు మోస్తున్నాం ఆదివాసి సమాజం ఆలోచన చేయాలి
ఆదివాసీలము అవివేకులం, అనాగరికులం మైనార్టీ ఓట్లు ఓటు చైతన్యం లేదు అని మా సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయటం లేదు పిడికెడంత ఉన్న మీరు ఏం చేస్తారు అన్న లంబాడీల వైపు ఉన్న రాష్ట్ర ప్రభుత్వంకి ఆదివాసీలము పిడికిలి బిగిస్తే ఊపిరి ఆడక ఆదివాసీలు లేకుంటే మాకు బతుకు లేదు ఆనే రోజులు తీసుకు వస్తాముఇది అంతిమ యుద్ధం అవ్వాలి ఈ యుద్ధం ఆదివాసీలను రక్షించాలంబాడీల సమస్యకు,పోడు భూముల సమస్యకు,ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాల సమస్యకు 5వ షెడ్యూల్ రక్షణకు ఆదివాసీ హక్కులు చట్టాల అమలుకు ఒక మార్గం అవ్వాలి ఆదివాసీల కోసం మేము సైతం అన్న వారు పోరు బాటలో కలిసి రండిఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ తెలంగాణ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్. మైపతి అరుణ్ కుమార్రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఈసం సుధాకర్కుడిమెత తిరుపతి
తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ముక్తి రాజు పూర్క బాబురావుగుర్రాల రవీందర్

## భూతగాదాల్లో జోక్యం వద్దు ప్రజలకు అందుబాటులో ఉండాలి డీజీపీ సీవీ ఆనంద్




**ఆదాబ్ సైబరాబాద్,ములుగు జిల్లా :**పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా ఉండాలని, దర్పాన్ని ప్రదర్శించడం మానేసి విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పోలీసు యంత్రాంగం పనితీరుపై డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశిఒచారు. ముఖ్యంగా భూవివాదాలు, సివిల్ స్వభావంగల వ్యవహారాల్లో పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకోవద్దని, ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం డీజీపీ కార్యాలయంలో రాష్ట్రంలోని అన్ని యూనిట్ల అధి కారులు, ఎస్పీ లతో నిర్వహించిన ఉన్న తస్థా యి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండేలా స్టేషన్లలో విజిటింగ్ అవర్స్ ను తప్పనిసరిగా అమలు చేయాలని, అధి కా రులు తమ క్యాంప్ ఆఫీస్ విధానాన్ని వీడి కా ర్యా లయాల్లోనే విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

## ట్రాఫిక్ పోలీసుల సంక్షేమే ధ్యేయంగా ఉచిత వైద్య శిబిరాలు

**- డీసీపీ రాహుల్ రెడ్డి ఐపీఎస్ చొరవతో జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెల్త్ క్యాంప్**



**కీసర, ఆధాబ్ సైభరాబాద్ :** ఎండ, వర్షం అనక ట్రాఫిక్‌తో నిరంతరం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మల్కాజ్‌గిరి కమిషనరేట్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. డీసీపీ (ట్రాఫిక్, జోన్-1) రాహుల్ రెడ్డి చొరవతో, 'రెటినోవా ఫౌండేషన్' ఆధ్వర్యంలో శ్రీకర హాస్పిటల్, ఐ ప్లానెట్ ఆప్టిక్స్, పద్మ సాయి డెంటల్, స్కై ఫీట్ ఫిజియోథెరపీల సహకారంతో కమిషనరేట్ పరిధిలోని 11 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.
బేగంపేట, తిరుమలగిరి, అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో విజయవంతంగా పూర్తయిన అనంతరం, నేడు జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఈ శిబిరం ఏర్పాటు చేశారు.
ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది దాదాపు 50 మంది పాల్గొన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఫిజియోథెరపీతో పాటు రక్తపోటు, జుజ+, రక్తంలో చక్కెర స్థాయిల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. వైద్యులు సిబ్బందికి జీవనశైలి, ఆహార నియమాలపై సూచనలు చేశారు.
ఈ కార్యక్రమాన్ని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ ఎసిపి సుబ్బయ్య పర్యవేక్షించారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంపై చూపిస్తున్న చొరవను సిబ్బంది అభినందించారు.జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ కె. శివశంకర్ పోలీస్ సిబ్బంది
తదితరులు పాల్గొన్నారు...

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తహసీల్దార్

**- భూ సమస్య పరిష్కారం పేరుతో రూ.70 వేలు డిమాండ్..**

**- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు**



**ఆదాబ్ సైబరాబాద్, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా చేర్యాల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన దాడిలో తహసీల్దార్ దిలీప్ నాయక్ రూ.70 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. తన భూ సమస్య పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించిన ఓ రైతు నుంచి దిలీప్ నాయక్ రూ.70 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. లంచం చెల్లిస్తేనే పని చేస్తానని స్పష్టం చేయడంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు అధికారులు పక్కా ప్రణాళిక రూపొందించి, తహసీల్దార్ కార్యాలయంలో రైతు నుంచి రూ.70 వేల లంచం స్వీకరిస్తున్న సమయంలో దిలీప్ నాయక్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న నగదును స్వీకరించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు
వెల్లడించాల్సి ఉంది.

